# కమ్మ జన సేవా సమితి
## పత్రికా ప్రకటన

కమ్మజన సేవా సమితి సమాజంలో సేవాభావముతో ముందుకు వెళ్తున్న సంస్థ. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కుల, మతాలకు అతీతముగా గ్రామీణ ప్రాంతాలలో జిల్లా పరిషత్, ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థినులకు ఉపకార వేతనాలు ఇచ్చుటకు నిర్ణయించటమైనది.

దరఖాస్తులు చేసుకోవటానికి ఆఖరి తేది : 30-12-2025, విద్యార్థినులు ఇంటర్ మొదటి సంవత్సరం గానీ, పాలీటెక్నిక్ మొదటి సంవత్సరం గానీ లేదా ఐటిఐ మొదటి సంవత్సరం గానీ చదువుతూ 85% శాతానికి పైబడి 10వ తరగతిలో మార్కులు వచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేనుకోవాలి. దరఖాస్తులను కార్యాలయము నుండి గానీ లేదా వెబ్‌సైట్ www.kammajanasevasamithi.com నుండి గానీ ఉచితముగా పొందవచ్చును. ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాలకు చెందిన విద్యార్థినులకు 80% మార్కులు వచ్చిన కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. తల్లిదండ్రులు ఇరువురూ లేని పిల్లలు వారికి 50% మార్కులు వచ్చిన కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. ఎవరైననూ వారి ఆర్థిక పరిస్థితిని బట్టి మరియు ప్రతిభను బట్టి ఎంపిక చేయటం జరుగుతుంది. ఎంపికైన విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.7000/-లు చొప్పున ఉపకార వేతనం అందజేయబడును.

వసతి గృహములో ఈ క్రింది తెలిపిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుచుచున్నాము.

1) విద్యార్థినులకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణముగా రిజర్వు బ్యాంకు గైడ్‌లైన్స్ ప్రకారం ఎడ్యుకేషన్ లోన్స్ ఇవ్వటానికి బ్యాంకు వారితో మాట్లాడి వారి అంగీకారాన్ని పొంది, విద్యార్థినులకు సదుపాయం కల్పిస్తున్నాము.
2) నూతన భవన నిర్మాణం ఇప్పటివరకు 5 ఫ్లోర్లు పూర్తి చేయటమైనది. వచ్చే విద్యా సంవత్సరం నుండి కనీసం 600 మందికి వసతి కల్పించాలనే ఉద్దేశ్యముతో పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నాము.
3) ప్రస్తుతం వసతి గృహములో 1500 మందికి వసతి కల్పించటమైనది.
4) శ్రీ చల్లా రాజేంద్రప్రసాద్, శ్రీ నూతక్కి రామకృష్ణ ప్రసాద్ మరియు ఇతర దాతల సహకారముతో విద్యార్థినులకు కోచింగ్ క్లాసులు ఏర్పాటు చేయటమైనది. స్పోకన్ ఇంగ్లీషు, కంప్యూటర్ పైథాన్, బేసిక్ కంప్యూటర్స్, సి-క్లాసులు, మొదలగు కోర్సులను విద్యార్థినులకు ఉచితముగా అందజేస్తున్నాము.
5) విద్యా సంవత్సరం పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్న బి.టెక్, డిగ్రీ, మొదలగు కోర్సులలో బయటకు వెళ్తున్న మొత్తం 270 మందికి ల్యాప్‌టాప్ టేబుల్స్ సంస్థ నుండి పంపిణీ చేయటమైనది.

Scanned with OKEN Scanner

6) 23వ తల్లిదండ్రుల సమావేశము, దీపావళి, కార్తీక పౌర్ణమి, మొదలగు కార్యక్రమాలు విద్యార్థినుల కొరకు నిర్వహించటమైనది.

7) కానూరి శేషుబాబు గారు ఎ.పి.యన్.ఆర్.టి.యస్ డైరెక్టర్ వసతిగృహాన్ని సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విద్యార్థినులకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, దానిపై క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేశారు.

8) అనాధగా ఉన్న అంధమహిళ శ్రీమతి పాములపాటి జ్యోతికి యన్.ఆర్.ఐ. దాతల ద్వారా రూ.10,50,000/-లు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ మొత్తాన్ని పోస్టాఫీస్ ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి కుమారుడు పెద్ద అయ్యేటప్పటికి ఉపయోగపడే విధముగా ఏర్పాటు చేయటమైనది.

9) సమితి ఉపాధ్యక్షులు శ్రీ మాదల రత్నగిరిబాబు గారి సౌజన్యంతో అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి కుమారి నెలకుదిటి అనూష 2 లక్షల రూపాయలు, అలాగే నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ ఈదర హిమబిందు గారికి వారి ప్రతిభను గుర్తించి 50 వేల రూపాయలును అందజేయుటమైనది.

10) వృద్ధులకు, వికలాంగులకు, తల్లిదండ్రులు లేని పిల్లలకు చలిదుస్తులు, తినుబండారాలు అందిస్తున్నాము. అలాగే గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంప్‌లు కూడా నిర్వహిస్తున్నాము.

11) ఎంపిక చేసిన తేదీలలో వికలాంగులకు ~~తొడుగు~~ కృత్రిమ కాలు కూడా అందజేస్తున్నాము.

12) మహిళలకు కుట్టుమిషన్లు, గ్రైండర్లు, తోపుడుబండ్లు కూడా అందజేస్తున్నాము.

KANURI JANA SEVA SAMITHI
KJSS
Regd. No.: 98/78
RURAL GIRL'S HOSTEL, GUNTUR

(మల్లెల హరేంద్రనాథ్ చౌదరి)
అధ్యక్షులు

Scanned with OKEN Scanner